సీమ వార్త
తెలుగు దినపత్రిక

## రాష్ట్ర ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల కో కన్వీనర్ గా కంచం నరేంద్ర ప్రసాద్

ఓబులదేవరచెరువు (ఏప్రిల్17)సీమవార్త:



:రాష్ట్ర ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యో గుల కో కన్వీనర్ గా కంచం నరేంద్ర ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన ఏపీ ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు,ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టు, రేడియా గ్రాఫర్లు, డయాలసిస్,ఈఎంటి టెక్నీషియన్లు, పారామెడికల్ ఉద్యోగులు వైద్య శాఖ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర జాయింట్ కమిటీ యాక్షన్ ఏర్పడేందుకు సమావేశం గురువారం నిర్వహించి కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా కంచం నరేంద్ర ప్రసాద్,చైర్మన్గా కోటేశ్వరరావు, కన్వీనర్ గా అజయ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పారామెడికల్ నర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల పోరాడుతామన్నారు. నర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న విధి నిర్వహణ సెలవుల సమస్యలపై సానుకూల పరిస్థితులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు.గతంలో కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉంటూ ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్పందించి అందరికీ న్యాయం జరిగేలా పోరాటం చేసేందుకు మీ అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు.తన నియామకానికి సహకరించిన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు కన్వీనర్ అజయ్ కుమార్ ఎస్సీ ఎస్టీ మహిళా ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షురాలు సౌమ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

## ఉరవకొండ అబ్జర్వర్ గా ఎన్నికైన గోవర్ధన్ రెడ్డి ను సన్మానించిన వైకాపా నాయకులు

మడకశిర ఏప్రిల్ 17 సీమ వార్త :



అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గానికి ఇటీవలే అబ్జర్వర్ గా ఎన్నికైన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డికి నియోజకవర్గ వైకాపా నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైసీ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని,పార్టీ అభివృద్ధి కోసం ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేస్తే పార్టీలో గుర్తింపు ఉంటుంది అనడానికి తానే నిదర్శనం అని ,అదేవిధంగా మీరు కూడా భవిష్యత్తులో పార్టీ కోసం పనిచేసి రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి,పంచాయతీ అధ్యక్షులు హరిప్రసాద్, బూత్ కన్వీనర్ దివాకర,మాజీ ఆయకట్టు ప్రెసిడెంట్ మల్లేశప్ప పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.. కరస్పాండెంట్ మల్లికార్జున

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 17 సీమవార్త :



పట్టణములోని యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యూకేజీ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ మల్లికార్జున తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నవయసులోనే పిల్లలలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ నేర్పించడం మా ప్రధాన లక్ష్యము అని తెలిపారు. ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తులో బలమైన పునాది వేస్తుందని తెలిపారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ డే లో గౌడ్లు క్యాపులు ధరించి ఎంతో ముద్దుగా కనిపించడం జరిగిందన్నారు. అనంతరం కరెస్పాండెంట్ విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అమ్మ అనాధాశ్రమానికి... రూ 25 వేల ఆర్థిక సాయం.



**గోరంట్ల ఏప్రిల్ 17 సీమ వార్త:** తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పట్టణానికి చెందిన మెడికల్ షాప్ నిర్వాహకులు శ్రీనివాసులు గుమ్మయగారి పల్లి వద్ద గల శ్రీ మారెమ్మ దేవి టెంపుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణ దశలోని అమ్మ అనాధాశ్రమం కు తన వంతు బాధ్యతగా రూ, 25 వేల ఆర్థిక సాయం అందజేసి తమ సేవ భవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మరమ ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవి స్వామి చేతికి ఆర్థిక సాయం దాత శ్రీనివాసులు అందజేశారు.

## ప్రథమ చికిత్స కేంద్రానికి షోకజ్ నోటీసులు జారీ.



పెనుకొండ ఏప్రిల్ 17 సీమ వార్త. పట్టణంలోని నబి ప్రథమ చికిత్స కేంద్రానికి నోటీసులు జారీ చేసినట్లు గుంటూరు పిహెచ్ సీ వైద్యాధికారి నాగరాజు నాయక్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రథమ చికిత్స కేంద్రాలను నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రథమ చికిత్స కేంద్రంపై గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వెళ్లడంతో నోటీసులు జారీ చేశామన్నారు.ప్రథమ చికిత్స కేంద్రంను మూసి వేయడంతో నోటీసును బయట డోర్ కు అతికించామన్నారు. కార్యక్రమంలో లలిత్ కుమార్ రెడ్డి, డీఈఎంఓ సుబ్రమణ్యం,హెచ్ఈ విజయలక్ష్మీ,ఆర్ ఐ

# బైబీసీలో 980 మార్కులు సాధించిన కదిరిబిడ్డ నూరసభ...

కదిరి, ఏప్రిల్ 17 సీమ వార్త,



కదిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీ కోర్స్ చదివిన కోలార్ నూర్ సబ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి అద్భుతమైన విజయాన్ని సాధించిన కదిరిబిడ్డ అందరినీ అబ్బురపరిచింది, కదిరి ప్రాంతానికే గర్వకారణంగా చెప్పుకోక తప్పలేదు.ఒక సామాన్య ఎలక్ట్రీషియన్ కోలార్ బాబా ఫక్రుద్దీన్ మరియు గృహిణి కోలార్ మహా జబీన్ దంపతుల కుమార్తె అయిన కోలార్ నూర్ సబ, పట్టుదలతో చదివి ఈ మార్కులు సాధించడంలో అమ్మాయి తల్లిదండ్రుల నిరంతర శ్రమ మరియు త్యాగం దాగి ఉన్నాయి. ప్రస్తుతం ఈ విద్యార్థిని ఆర్కె అకాడమీ వారి ఆధ్వర్యంలో నీట్ కోచింగ్ తీసుకుంటుంది వారి మార్గదర్శకత్వంలో తను ఉన్నత విద్య మరియు తన లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ప్రత్యేక శిక్షణ తీసుకుంటుంది ఈ ఇంటర్ ఫలితాల్లో అసాధారణ ఫలితాన్ని సాధించిన విద్యార్థిని ఆర్కె అకాడమీ చైర్మన్ బాలాజి అభినందనలు తెలియజేసారు. అలాగే విద్యార్థిని తల్లితండ్రులను సన్మానించారు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం గత 8 సంవత్సరాలుగా నాణ్యమైన కోచింగ్ కదిరిలో అందిస్తూ రాష్ట్ర స్థాయిలో ఫలితాల్ని సాధిస్తున్నాదని.అలాగే నిరంతరం ఆర్కె అకాడమీ అందిస్తున్న నాణ్యమైన కోచింగ్ ఎంతోమంది పేద విద్యార్థులకు వరంగా మారిందని, రాబోయే రోజుల్లో నూర్ సబ లాంటి ఎంతో మంది విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆర్కె అకాడమీ చైర్మన్ బాలాజీ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన






యాడికి ఏప్రిల్ (17) సీమ వార్త...

యాడికి మండలకేంద్రంలో అమీనా కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నంద్యాల శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారిచే మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర అమీనా ఆప్టికల్స్ లో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వివిధ కంటి జబ్బులు ఉన్న 80 మందికి కంటి వైద్య నిపుణులు తిప్పే స్వామి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 35మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు, భోజన వసతి సౌకర్యము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా కంటి ఆసుపత్రి యజమాని సయ్యద్ , తదితరులు పాల్గొన్నారుద

## బళ్లారి జిల్లాకు ప్రత్యేక బిడిసిసి బ్యాంకు ఏర్పాటు చేయాలి: వెంకటేష్ హెగ్డే

బళ్ళారి, ఏప్రిల్ 16 సీమవార్త:



బళ్లారి జిల్లా కోసం ఒక ప్రత్యేక బి డి సి సి బ్యాంకును ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి జిల్లా రాజకీయ నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, మన ప్రాంతానికి చెందిన బ్యాంకు డైరెక్టర్లు మరియు ప్రజలు ముందుకు రావాలని కే పి సి సిమీడియా ప్రతినిధి వెంకటేష్ హెగ్డే పిలుపునిచ్చారు. ఈ విషయమై ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'ఒక జిల్లాకు ఒక బ్యాంకు' అనే విధానం ప్రకారం, జిల్లాకు ఒక ప్రత్యేక బ్యాంకును ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అవసరమైన సిబ్బంది నియామకంతో సహా ప్రాథమిక సౌకర్యాలను కల్పించడానికి అన్ని రకాల సహకారాన్ని అందిస్తామని ఆ శాఖ ప్రకటించింది. రాష్ట్ర సహకార శాఖ కూడా దీనికి అనుగుణంగా చర్యలు చేపట్టింది. అయితే, ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం, మరోవైపు మన ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బ్యాంకు డైరెక్టర్ల ఉదాసీనత కారణంగానే, మన జిల్లాలో ఇప్పటివరకు సొంత బి డి సి సి బ్యాంకు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. బళ్లారి జిల్లా ఆర్థికంగా ఎంతో బలంగా ఉంది. వాణిజ్య లావాదేవీలలో ఇది ముందంజలో ఉంది. అయినప్పటికీ, ఇప్పటివరకు మనకు ఒక ప్రత్యేక దీణజజ బ్యాంకు లేదు. గతంలో, దీణజజ బ్యాంకు ప్రధాన కార్యాలయం హొసపేటలో ఉండేది. అప్పట్లో జిల్లా అవిభక్తంగా ఉన్నందున, అందరూ సహకరించేవారు. అయితే, ఇప్పుడు జిల్లా ఏర్పడి 6 సంవత్సరాలు గడిచినా, ప్రత్యేక బిడిసిసి బ్యాంకు మాత్రం ప్రారంభం కాలేదు. ప్రత్యేక బిడిసిసి బ్యాంకుగా ఏర్పడటం ద్వారా, బ్యాంకు శాఖల విస్తరణకు అవకాశం కలుగుతుంది. ప్రధాన కార్యాలయం విజయనగర జిల్లాలో ఉన్నందున, ఆ జిల్లాలోని హోబ్లీ మరియు గ్రామ స్థాయిలలో బి డ?

## నిర్దేశిత ప్రదేశాలలో ఆటోలను ఆపండి.... ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే భరత్ రెడ్డి క్లాస్

బళ్లారి, ఏప్రిల్ 17 సీమవార్త:



నిన్న నగర సరిహద్దులోని చెన్నప్ప సర్కిల్ వద్ద, సర్కిల్ పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ పార్క్ చేసే ఆటో డ్రైవర్లను నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి పిలిచారు. వారు కేవలం నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలి. ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయవద్దని ఆయన హెచ్చరించారు. సర్కిల్ వద్ద ట్రాఫిక్ వ్యవస్థలో నెలకొన్న గందరగోళాన్ని స్వయంగా గమనించిన ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసులను పిలిచారు. ప్రజలు, వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు వీలుగా సర్కిల్‌ను వెడల్పు చేశారు. అయితే, వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా సర్కిల్ చుట్టూ ఆటోలు ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయడం సరికాదని ఆయన అన్నారు. క్రమపద్ధతిలో పార్క్ చేయాలని వారికి సూచించారు. పరిమితికి మించి పార్క్ చేసే వారిపై చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. ఆటో డ్రైవర్లను పిలిచి, సులభమైన ట్రాఫిక్‌కు సహకరించాలని వారికి సూచించారు.

## నీటి సంరక్షణ మన అందరి బాధ్యత



టి సుండుపల్లె, ఏప్రిల్ 17 సీమ వార్త

మండలపరిధిలోని తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జలపక్వాడ వాటర్ కన్జర్వేషన్ ఇన్ స్కూల్ అండ్ హోమ్స్ గురించి మండల విద్యాశాఖ అధికారి రవీందర్ నాయక్ పాఠశాలలను సందర్శించి పాఠశాల నందు విద్యార్థులకు గొప్ప అవగాహన కల్పించే నీటి సంరక్షణ గురించి బావిభారత పౌరులకు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమ ము నందు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు ఆర్ చంద్రశేఖర్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమము చాలా అర్థవంతరంగా ప్రజలలో కల్పించుట కొరకు ఎంఈఓ తో కలిసి గ్రామమునందు ర్యాలీ కూడా నిర్వహించడం జరిగినది గ్రామస్తులు స్పందన ఈ సందర్భంగా చాలా ప్రశంసనీయంగా ఉన్నది

## శిక్షణ తరగతుల్లో పాల్గొన్న మండల క్లస్టర్ కో కన్వీనర్లు


అమరాపురం ఏప్రిల్ 17 సీమవార్త




విజయవాడలో తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రధాన కార్యాలయం నందు జరిగిన శిక్షణ తరగతుల్లో అమరాపురం మండలానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కనకనపల్లి గ్రామానికి చెందిన మంజు తారక్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ తరగతుల్లో పార్టీ బలోపేతంతో పాటు ప్రధానంగా సోషల్ మీడియా మై టిడిపి యాప్ తదితర కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చినట్లు అనంతరం ప్రతి మండల క్లస్టర్ కోకన్వీనర్లతో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా కలసి గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా క్లస్టర్ కో కన్వీనర్ విధులు బాధ్యతలు గురించి శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు

## చేతికందుతున్న 11కెవి విద్యుత్ వైరు మార్చండి

అమరాపురం ఏప్రిల్ 17సీమవార్త



మండల పరిధిలోని హాలుకూరు గ్రామ సమీపంలో ఆర్ఎంసి డిగ్రీ కళాశాలకు ప్రక్కనున్న లెవెన్ కె.వి వైర్లు చేతికందే ఎత్తులు ఉందని పలుమార్లు డిగ్రీ కళాశాల ఆద్యాపకులు,విద్యార్థులు విన్నవించిన స్థానిక విద్యుత్ అధికారులు స్థానిక విద్యుత్ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోలేదని వారు తెలియజేశారు. ప్రమాదకరమైన 11 కెవి విద్యుత్ వైరు చేతికందే స్థాయిలో ఉన్నందున , ఏదైనా జరగరాని ప్రమాదం చోటు చేసుకొంటే అందరూ ఇబ్బంది పడాల్సినటువంటి పరిస్థితి ఎదురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చేతికి అందే ఎత్తులో ఉన్న 11 కెవి వైర్లను విద్యుత్ స్తంభాలను నాటించి ఎత్తు పెంచాలని కళాశాల కరస్పాండెంట్ మొరార్జీ యాదవ్ స్థానిక విద్యుత్ అధికారులను విన్నవించుకున్నారు.

## జనగణన పై అధికారుల కు శిక్షణా కార్యక్రమం.......

నంబులపూలకుంట: ఏప్రిల్ 17 (సీమవార్త):నంబుల పూలకుంట



మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం అధికారులకు జనగణమన జనగణమన పై అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కదిరి ఆర్డీవో ఇవి వివిఎస్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం లో మీకు తెలిపిన సూచనలు సలహాలు పాటించని ఎడల గ్రామాలలో ఈ సర్వే సంతృప్తికరంగ కొనసాగుతుందని తెలిపారు మీరు సర్వే చేపట్టే ముందు ఒక ఇంటిలో ఎంతమంది జనాభా ఉన్నారు ఏ స్థాయిని బట్టి యువతి యువకులు వృద్ధులు పిల్లలు సేకరణ సులభతరంగా జనాభా సేకరణ కొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటనారాయణ సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881